# ఛాయా సుందరి

తురగా జానకీరాణి

అన్నయ్య చాలా కష్టంగా మాట్లాడాడు. అమ్మా, నాన్న పోయాక అతను ఛాయతో సీరియస్‌గా మాట్లాడ్డం ఇదే మొదటిసారి. ఛాయకంటే నాలుగేళ్ళే పెద్ద అతను. కాని ఆవేళ మాత్రం చాలా పెద్దవాడై పోయినట్లు, తనే గార్డియన్ అయినట్లు మాట్లాడాడు. ఛాయ అతని మాటలన్నిటికీ ఎదురు సమాధానాలు చెప్పింది. చెల్లెలు తనతో అంతగట్టిగా మాట్లాడ్డం విని అతను ఇంకేమీ అనకుండా వెళ్ళిపోయినాడు. ఛాయ అల్లాగే కూర్చుండిపోయింది. ఎంత రాత్రైనా నిద్రపట్టలేదు.

కృష్ణమూర్తితో ఆమెకి పరిచయం కలిగి సంవత్సరం దాటింది. ఒకే బ్యాంకులో పని చేస్తున్నారు. ముందు ముఖ పరిచయం కలిగినప్పుడు వేరు వేరు సెక్షనులో వున్నారు. ఆ తర్వాత ఒకే సెక్షనుకి వచ్చారు. అతను చెప్పుకోదగిన అందగాడు కాక పోయినా ఆకర్షణీయంగా వుంటాడు. సౌమ్యంగా మాట్లాడుతాడు. ఎవర్నీ తూలనాడగా ఎవరిగురించీ చెడుగా మాట్లాడగా ఛాయ వినలేదు. ఎందరో పురుష పుంగవుల మధ్యకూర్చుని నాజూగ్గా పనిచేస్తున్న ఛాయకి అతనిలోని సంస్కారం చల్లగాలిలాగా మనస్సుకి సోకింది.



ఆ పరిచయ కాలంలోనే తెలిసింది. అతనికి భార్యపోయి రెండేళ్ళయిందని. యిద్దరు పిల్లలు. ఈ సంగతులు తను ఎప్పుడూ అతన్ని అడగ లేదు. పరిచయం స్నేహంగా మారాక కొంత సన్నిహితమైనాక అతను. టౌనుకి వెళ్ళి కలిసి కూర్చుని కాఫీ త్రాగేవారు. ఒకటి రెండుసార్లు బ్యాంకునుంచి సరాసరి పార్కుకి వెళ్ళటమూ జరిగింది. అప్పుడొకసారి చాలా సంకోచపడుతూ అతన్నడిగింది పిల్లల్నిగురించి. ఎనిమిదేళ్ళ కూతురు ఆరేళ్ళ కొడుకువున్నారని అతను చెప్పాడు. వాళ్ళనిగురించి మాట్లాడుతుంటే, ముచ్చట్లు చెబుతుంటే అతని కళ్ళల్లో నవ్వుతూచి నవుడు అర్థమైంది ఛాయకి వాళ్ళంటే అతనికి చాలా యిష్టమని.

"అమ్మ చూసుకుంటుంది వాళ్ళని. అసలేతనది పెద్దవయస్సు. చాలా వేధిస్తారు. వాళ్ళను చూసేం దుకు సరైన మనిషికావాలి. అన్నాడతను పార్కులో కూర్చుని కబుర్లుచెప్పుకుంటుండగా.

"మంచి పనిమనిషిని పెట్టుకోండి." అన్నదామె.

అబ్బే. పనిమనిషి ఏం చేస్తుంది? వాళ్ళ పనులు వాళ్ళే చేసుకుంటారు అసలు పిల్లలు. కానీ పిల్లలు పెరగటానికి ఎన్నివిషయాలు కావాలి చెప్పండి అవన్నీ తప్పుపుచ్చుకునే పనిమనుష్యులు యివ్వగలరా" అన్నాడు కృష్ణమూర్తి.

"ఔను. వాళ్ళకంటికి, మనస్సుకికూడా ఎవ్వ రోవాలి. అట్లాగైతే మీరు మళ్ళపెళ్ళి చేసు కోండి" అన్నది ఛాయ. చటుక్కున నోటొంచి ఆ వాక్యం వచ్చింది కాని, మరుక్షణమే ఆమె చాల సిగ్గుపడిపోయింది. ముఖంలోకి రక్తం త్రోసుకువచ్చి ఎర్రగా అయిపోయింది. చెవుల దగ్గరనుంచి ఎర్రబడిపోతుంటే తలవంచుకుంది. తోచనట్లు గడ్డిలో వ్రేళ్ళతో పెరికింది.


అతను యిదంతా ఆశ్చర్యపోతూ చూశాడు. నిశ్శబ్దంగా వూరుకున్నాడు. ఎంతోసేపు అల్లా కూర్చున్న తర్వాత "వెళదామా యింకా?" అన్నాడు. ఆమె మౌనంగా తలూపింది. అతని కళ్ళల్లోకి చూడకుండానే లేచినిల్చుంది. ఒక్కు ఎక్కేటప్పుడు మాత్రం, "వస్తావేం?" అన్నట్లుగా అతనివంక చూసింది. సరేనన్నట్లు జవాబుగా అతను నవ్విన నవ్వులో ఆమెకి ఎంతో మంచితనం, అందం కనుపించాయి. మనస్సు లోని సిగ్గు, సంతోషం మాయమై ఆనందం నిండింది. ముప్పైరెండేళ్ళ వయస్సు కృష్ణ మూర్తికి. గత కంటే అనుభవంలో పదేళ్ళు చిన్నదైన ఛాయ ముఖంలోని భావాలు, మాట లోని మాధుర్యం, కనురెప్పలు క్రిందికివాల్చే తీరులోని లజ్జ – అన్నీ అర్థమౌతాయి.

ఆ తర్వాత – ఆటు తర్వాత – కలిసిన ఏకాంత సమయాలలో మరింత చేరువైనాను. మీ జీవిత భాగస్వామినని ఔతాను అన్నట్లుగా ఆమె తన సుముఖత వెల్లడించిందని. అతని పిల్లల్ని చూసింది. వాళ్ళంటే తనకి కూడా యిష్టమేనన్నట్లు చెప్పింది.

"మీవాళ్ళే మంటారో?" అన్నాడు.

"మా అన్నయ్యని మీరు వచ్చి అడుగు తారా?" అన్నది. తనకే తెలుసు. పదతి ప్రకార మైతే అతని తల్లిని అన్నా. పదినా వెళ్ళి అడగా అన్నది.

వెంటనే అతను ఏమీ అనలేదు కొంచెం ఆగి, "నువ్వే అడిగిచూడు. కాని ఛాయా, ఒక్క విషయం చెప్పాలి నీతో" అన్నాడు.



"మే రీ"

ఫొటో : "పువ్వు", గుంటూరు 2

"ఏమిటది?" అన్నది ఛాయ.

"మరినువ్వు తెలుసుకున్న తర్వాత బాధపడతా వేమో." అన్నాడు.

"లేదు. చెప్పండి" అన్నది. అతను ఆలో చిస్తూ వుండిపోయాడు. సమాధానం చెప్పలేదు. చాలాసేపటికి నిటూర్చి "మీవాళ్ళు వద్దంటే బాగుండుననిపిస్తోంది" అన్నాడు.

ఛాయకి యీ మాట తికమకగా అనిపించింది. "ఏమిటి అల్లా అంటారు?" అన్నది. తను యింత బయటపడటం తనదే పొరపాటు అను కుంది. అందుకే అతనికింత చిన్నచూపు. చుల కన అనుకుంది.

"మీకి పెళ్ళి యిష్టంలేకపోతే చెప్పండి." అన్నది. ఆయాసగా అన్నది. ఆమాట, అంతేగాని అతను నా కిష్టంలేదు ఛాయా! "అనే జవాబు యిస్తాడన్న అనుమానం వుంటే అప్పుడే గుండె బద్దలైపోయేది. అతనేమీ అనలేదు. "మీఅన్న య్యని అడిగి చూడు." అన్నాడు. అతనిమాటలో ఉత్సాహం ఉండవలసినంత లేకపోవడం ఆమె గ్రహించింది. ఏమిటో అర్థంకాక మళ్లీ తిక మక పడింది.

ఆ రాత్రి అన్నయ్యతో ఘర్షణ జరిగింది. అనుకోకుండానే సంభాషణ ఛాయపెళ్ళి వైపుకి మళ్ళింది అప్పుడు చెప్పింది ఆమె. "రెండో పెళ్ళివాడినా? అందులోనూ యిద్దరు పిల్లలతోనా? అమ్మ. నాన్నతో పాటు నేనుకూడా చచ్చిపోయా ననుకున్నావా?" అన్నాడు అన్నయ్య.

"అంతమాట ఎందుకు అన్నయ్యా?" అన్నది.

అతను వూరుకోక గట్టిగా అరిచాడు. "పెదత ఉద్యోగం మానేయి ఆ రాత్రి వరకు షికార్లు కొట్టి. పెళ్ళిసంబంధం కుదుర్చుకుని వస్తానంటే అప్పుడే మాన్పించేవాణ్ణి." అన్నాడు.

"ఎందుకన్నయ్యా? అంత కేకలు వేస్తావు నా బాగు ఏమిటో నేను చూసుకోలేనా పాతికేళ్ళు రాబోతుంటే? నువ్వుకూడా నా ఆలోచనలేమిటో తెలుసుకోకుండా ఎందుకంత కేకలేస్తావు?" అన్నదామె కొంచెం గట్టిగానే.

"అంత ఆలోచన చేసినైతే నన్నెందుకు సలహా అడుగుతావు? పెళ్ళి చేసేసుకోలేక పోయినావూ? నీయిష్టమొచ్చిన వాణ్ణి కట్టుకోవ డానికి నా అధికారం ఏముంది?" అన్నాడతను.

"అంత తెంచుకోలేను కనుకే, నీ పెద్దరికం వుంచి నీతోటి చెప్పాను. ఒప్పుకొని పెళ్ళిచేయ మని అడిగాను. నువ్వింత ఎగిరిపడతావని తెలిస్తే అవనే చేసేదాన్ని." అన్నది. ఉద్యోగం చేస్తున్న యీ నాలుగేళ్ళలో ఆమె వ్యక్తిత్వం పెరిగింది. బలంగా యీనాడు తనలో లేచి నిలబడి యింతింత మాటలనిపించింది. ఇదివరకు ఎన్న డైనా యిల్లా మాట్లాడగలిగిందా?

"చేసేసుకో. నాకింక చెప్పడం దేనికి? స్వర్గాన వున్న అమ్మా, నాన్న అవురువని సంతో షిస్తారు కూతురింత ప్రయోజకురాలైందని." అన్నాడు.

ఛాయకి పట్టలేనికోపం వచ్చింది. ఉక్రోషం వచ్చింది. "ఏమిటి ఆయనకు వచ్చినలోటు? మంచి ఉద్యోగం, ఆస్తి–ఆమాటకొస్తే నువ్వు ఎంత కట్నంపోస్తే దొరుకుతారు అల్లాంటి ఆయన?" అన్నది.

నోరుజారివచ్చిన మాటలకు బాధపడలేదు. ఆశ్చర్యపోయింది. అన్నగా, యింటిపెద్దగా తన అధికారాన్ని ఒక్కసారిగా తీసిపారేసేటప్పటికి అతను నిర్ఘాంతపోయాడు. తను చెల్లెలికి కట్నం యిచ్చి సరైన సంబంధం తేలేని అసమర్థతని ఆమె అంటోంటే నోటమాట రాకుండా అయి పోయినాడు. తనింక మాట్లాడే అవసరం కనబడ

## ఛాయా సుందర

లేదతనికి. ఏయిష్టం. గంగలో దూకు అన్నట్లుగా దూకి అవతలికి వెళ్ళిపోయాడు. అర్రాత్రి ఛాయకి నిద్రలేదు. ఎప్పుడు తెల్లవారుతుందా కృష్ణమూర్తి యింటికి వెళ్ళి ఆ భారం తీర్చేసుకుని ఏడిచేద్దాము అని నిద్రపోకుండా. కిటికీలోంచి ఆకాశంవంక చూస్తూండిపోయింది.

—"ఏమిటి ఛాయా, యింత ప్రొద్దునే వచ్చావు?" అన్నాడు కృష్ణమూర్తి త్రాగుతున్న కాఫీగ్లాసు బల్లమీదుంచి లేచి నిలబడి. పిల్లలు యింటి ముందు వరండాలో కూర్చుని పాఠాలు వ్రాసుకుంటున్నారు. మాపలాపిడ లోపలుంది. ఎర్రగా ఉబ్బిన ఛాయకళ్ళు తీరులేకుండా ఆమె కట్టుకున్న చీరెచూసి కృష్ణమూర్తి కంగారుపడ్డాడు.

'మీతో మాట్లాడాలి' అన్నదామె. పిల్లలు అప్పటికే పాఠాలు మానేసి వచ్చి అమ్మం దగ్గర నిలబడ్డారు. ఇంక అమ్మకూడా వస్తుందని గ్రహించి అతనులేచి చెప్పులు, షర్టు వేసుకున్నాడు. జేబులో దువ్వెన తీసుకుని తలదువ్వుకుని, జుట్టు సవరించుకుంటూ వరండాలోకి వచ్చాడు. 'పద, బయటికి ఎక్కడికైనా వెళ్ళి మాట్లాడుకుందాము' అన్నాడు.

ఎప్పుడూ వెళ్ళేగార్డెన్సులోకి వెళ్ళారు. ఆ టైములో ఎవరుంటారు అక్కడ? ఎవరొచ్చారో ఎవరు పోయారో పట్టించుకోలేనంత పెద్దగార్డెను. మంచుపడి తడితడిగా వుంది. సిమెంటు సీటు మీద కూర్చున్నారు. ఆమె జరిగిన గొడవంతా చెప్పింది. ఆమాటలు చెబుతూంటే ఏడుపొచ్చింది. తాను మనస్సులో నిశ్చయింపులు చేసుకున్నానని చెప్పింది.

కృష్ణమూర్తి అల్లా ఎదుటికి చూస్తూ కూర్చుండిపోయినాడు. "ఎంత పని చేశావు ఛాయా!" అన్నాడు చివరికి. ఏమీ పలకలేదు. నేనన్నాను అనలేదేమిటని ఛాయ తలవంచుకుని విలవిలలాడింది. "ఛాయా!" అన్నాడు కొంత సేపటికి ప్రక్కకు తిరిగి ఆమెకు దగ్గరగా జరిగాడు. నేను చాలా పొరపాటు చేశాను ఛాయా! నీకు ఎలా చెప్పను? అన్నాడు. ఆమె గుండె గబగబ కొట్టుకుంది, ఏం చేశాడు, మరెవరినైనా పెళ్ళి చేసుకుంటానని వాగ్దానం చేశాడా?

"చూడు. మరి నిన్ను పెళ్ళిచేసుకుంటే నువ్వు తల్లివి కాలేకపోయినా పరవాలేదా?" అన్నాడు మెల్లిగా.

"అంటే?" అన్నదామె కన్నీళ్ళు అన్నీ మర్చిపోయి.

"అంటే — నేను ఆపరేషను చేయించుకున్నాను. మా ఆవిడ మూడోకాన్పు తర్వాత." అన్నాడు చాలా తేలిగా.

ఛాయకి అప్పుడర్థమైంది. అంతా అర్థమైంది. కాని ఏమీ అర్థంకానట్టు చూసింది.

"ఛాయా, మళ్ళీ తిరిగి ఆపరేషనుకి వీలుందిట కాని నాకు అదంతా యిష్టంలేదు. తోడు, నీడగా వుండే మనిషి కోసమే నా మనస్సు కోరుతుంది. సంసారం బాధ్యత ఎక్కువ వద్దు. ఈ యిద్దరు పిల్లల్ని పైకి తీసుకురాగలిగితే చాలు" అన్నాడు.

ఛాయ ఎదుటికి చూస్తోంది. తన భుజం మీద అతను వేసిన చేయి బరువుగా వుంది. ఎదురుగా మనోహరంగా కనిపిస్తున్న సూర్యరశ్మి ఆమె కళ్ళకి ఏమిటో మసగ్గా వుంది.

నేను చాలాదుర్మార్గుడినని అనుకుంటున్నావా మరి నాతో ఎందుకు స్నేహం చేశావని అడుగుతావు. తప్పే. నాది పూర్తిగా పొరపాటే. కాని యింతవరకు యింత త్వరగా వస్తుందనుకోలేదు. నువ్వే మనస్సు సవరించుకుంటావని ఆశ పడుతూ వచ్చాను. నేను అడిగిన దానికి నువ్వు సిద్ధపడగలవా ఛాయా? స్వార్థపరుడినంటావా? అంటున్నాడతను.

ఎంతో వినయంగా, సౌమ్యంగా మాట్లాడుతున్నాడతను. కాని ఆమె మనస్సులో జరిగే ఘర్షణ అంతా నిర్ణయాలు చేసుకోవటం చేతగాని ఆమె అబలత్వం అతను గుర్తించినట్లు లేదు.

"నీకు సహచారిణి అంటే ఫ్రెండ్ కావాలన్నమాట. అంతే కాని. కోరికలున్న మనిషి. అతలా విన్నట్లుండిపోయి పులకరింతలతో మొగ్గదాటిగి వచ్చింది. తీర్చుకోవాలన్న కోరికలున్న స్త్రీ నీకు అవసరం లేదన్నమాట. సంసారం, బాధ్యతలు అనే అనుకుంటావుగాని. స్త్రీగా జన్మ సాఫల్యం చేసుకోవాలని యీ ఛాయ కోరుకుంటుందని గ్రహించలేని మూర్ఖుడివి కావుగాని. గ్రహించాలన్న ప్రయత్నం చేయవు. అసలు నీకేమిటి అవసరం?" ఇన్ని ప్రశ్నలు ఆమె మనస్సులో నిండిపోయి మెల్లగా చేతకాని ఛాయ ఒక్కసారి చేతులతో ముఖం దాచుకొని ఏడిచింది. అతని స్పర్శ ఆమెని ఓదార్చలేకపోయింది. అనునయింపు వాక్యాలు ఆమె చెవికి ఎక్కలేదు.

ఆనాడు, మరునాడు కూడా ఆమె బ్యాంకుకి వెళ్ళలేదు. ఆ తర్వాత వెళ్ళింది. కెరటాల్లా మనస్సులో వచ్చే బాధని వద్దువరకుతెచ్చి విరుగనిచ్చింది. అలల పరుగుని కదిలిలాగ వున్న మనస్సు కోనేరులాగ నిశ్చలమవడానికి ఎన్ని రోజులో. కాదు నెలలో పట్టింది. కృష్ణమూర్తి తప్పించుకుని తిరగలేదు. ఎప్పటిలాగే పెద్ద మనిషిగా, సౌమ్యంగా వ్యవహరించాడు. సాఫీగా హైరోడ్డుమీద వదక్కలాగసాగే అతని జీవితం అల్లాగే సాగుతోంది.

కోపగించిన ఛాయ అన్నయ్య కోపంగానే ఉండిపోలేదు. ఛాయ మళ్ళీ కృష్ణమూర్తిని కలుసుకో


నూతన సంవత్సర శుభాకాంక్షలు

**ప్రతిమ-1, మండపేట, తూ॥గో॥ జిల్లా (ఆం.ప్ర.)**

(సుప్రీంకోర్టు తీర్పు ననుసరించి నిర్వహింపబడుచున్న సాహిత్య పోటీ)

**రూ. 1000 పోటీచేసి గెలుపొందండి!**

ప్రవేశ రుసుము రు. 1-00 ముగింపు తేదీ: 6-1-71

6 క్లూలమాత్రమే: (1) ఆల్ కరెక్టుకు రు 600 (2) ప్రత్యేక కూపనుకు రు. 400

ప్రతి 4 కూపనులు పంపినవారికి ఒక ప్రత్యేక కూపను ఉచితం.

(3. 4. 5. 6 ప్రశ్నలు) ఆల్ కరెక్టుకు మాత్రమే.

బహుమతి డబ్బు ది 12-1-71 M.O ద్వారా పంపబడును.

ఆధారములు: (1) స్త్రీ సౌశీల్యం/సౌభాగ్యం మీదే ఈ తరాతర జగత్తంతా నిలచి వుంది. (2) జీవితంలో ఒక్కొక్కసారి మానవునికు పరిచయం/ఎదురాటు కొన్ని విచిత్ర పరిస్థితులలో ఏర్పడుతుంటుంది (3) కొడుకులు పెద్దచదువులు చదవడం కంటె తల్లులు/తండ్రులు కోరుకొనగలిగింది మరొకటి లేదు. (4) చెడ్డ పనడంలో వున్న ఆనందం/సుఖం మంచి పనడంలో లేదేమో (5) రామాయణం/భగవద్గీత విశ్వసాహిత్యానికే తలమానికమైన కావ్యం. (6) కళ కళకోసమే కాదు. ప్రయోజనంకూడా వుండాలి. ఓ ఆశయం/సందేశం వుండాలి.

నిబంధనలు: (1) రచయిత(త్రి) వాడిన పదమే సరియైనది. కూపను ఒక్కింటికి ప్రవేశ రుసుము ఒక రూపాయి. రుసుము M.O. ద్వారాగాని క్రాస్ చేయని I.P.O. ద్వారాగాని పంపించవలెను. (2) మీరు కోరుకునే పదములు వ్రాసిన కాగితం పైన మీ అడ్రసు వ్రాసిన దానితోపాటు M.O రశీదు జతపర్చి పై మా అడ్రసుకు పంపవలెను. (3) ఒకరు ఎన్ని కూపనులైనను ఒకే కవరులో పంపుతూ వాటి మొత్తం ఒకే M.O. గా పంపవచ్చును (4) ఆల్ కరెక్టు ఎవరూ పంపని యెడల ఒక తప్పుతో పంపినవారికి ఆ డబ్బు అందరికి పంచబడును. (5) ముగింపు తేదీవరకూ కూపన్లు పోస్టు చేయవచ్చును. (6) ఫలితముల కొరకు 20 పై. కవరుపై మీ అడ్రసు వ్రాసి పంపవలెను. ఫలితములు 10-1-71 "ఆంధ్రజ్యోతి" దినపత్రికలో చూడండి.

పెళ్ళంమాట ఎత్తక పోయేసరికి, తన పెద్దరికాన్ని ఒప్పుకుని ఆమె ఆ మాట మానుకున్నదను కున్నాడు. అంతేగాని ఆమెకి ఎంతగాయం తగిలిందో, ఎటూ నిర్ణయం చేసుకోలేక ఎంత సంఘర్షణకి లోనైందో అతనికి తెలియదు."

మరో రెండేళ్ళకి అంటే ఛాయకి ఇరవై నాలుగేళ్ళు నిండేటప్పటికి మంచి సంబంధం తెచ్చారు అన్నయ్య. తనకి నాన్నగారు అప్పగించిన బాధ్యతని తీర్చానని గర్వపడ్డాడు.

సుందర్ - నిజంగా సుందరుడే. చేస్తున్నది గుమాస్తా ఉద్యోగమే అయినా అతని దర్జాలో, వేషంలో ఆఫీసరు ఠీవి వున్నది. చాల సరదా అయిన మనిషి. ఛాయ ముగ్ధురాలైంది. అతను నవ్వితే పూలజల్లుమీద కురిసినట్లే సంబరపడేది.

"ఉద్యోగం మానెయ్, నీకు ఉద్యోగమేమిటి. ఎందుకు కష్టపడ్డం?" అన్నాడు సన్నిహితంగా వున్నప్పుడు. ఆమె నవ్వింది. తనను పూవుల్లో పెట్టి పూజిస్తాడతను అని తెలుసుకుంది. అంతే అనురాగాల మెత్తని పూలరేకు దొంతరలాగ, పుప్పొడి కుప్పలా కురుస్తోంటే, ఆమె పాత వెతలు వాటి మరుగున పడిపోయాయి.

రాత్రి ఎంత వేళ అయిందో తెలియదు. కిటికీలోంచి వెన్నెల మంచం మీద, పాపముఖం మీద పడుతోంది. దాన్ని వళ్ళోనే పెట్టుకుని కూర్చున్న ఛాయ చీరమీద పడుతోంది. జ్వరానికి వేడెక్కిన వంటిమీద బటకప్పితే తీసేస్తోంది అది. ఏడాది నిండి నాలుగునెలలైంది ఆ పాపకి. పెద్దవాడికి ఐదు. రెండోవాడికి మూడు.—యిది చివరిది. చివరిదని అనుకుంది. ఆశపడింది.

కాపీ కాదు. మరో ప్రాణం మరో నాలుగు నెలలకి. కాళ్ళ తిమ్మిరెక్కుతున్నాయి నడుం పీకుతోంది. పెద్దవాళ్ళిద్దర్నీ పడుకోబెట్టి సుందర్ కూడా నిద్రపోయాడు. "నేను తీసుకుంటాను పాపని, కాస్సేపు పడుకో." అన్నాడు. ఆమె అందివ్వబోతే. అది వెళ్ళనని ఒకటే ఏడుపు. ఏమీ చేయలేక అల్లావళ్ళో పెట్టుకుని కూర్చుంది. అతను దీపం ఆర్పేసి పడుకున్నాడు. పాపకి నిద్రపట్టింది. అయినా కదిలితే అది లేస్తుందేమోనని అల్లాగే కూర్చుంది ఛాయ.

ఇటువంటి సమయంలోనే ఛాయకి మరీమరీ అనిపిస్తుంది, ఎందుకొచ్చిన పిల్లలు దేముడా అని. అతను యీ బాధ చూస్తూ అయినా ఒప్పుకుంటాడేమో తనమాటకి అని అడిగింది. అతను ఏమీ జవాబివ్వకుండా ఊరుకున్నాడు. ఇంకోసారి అడిగితే. "నా మనస్సులోని మాట యిదివరకే చెప్పాను. ఎందుకు పదిసార్లు నా చేత కాదని పిస్తావు? నిన్ను వేలిప్పుడు ఏమి కష్టాలు పెడుతున్నామే? నాకు యిష్టం లేదు. ఏదిమంచి, ఏది చెడు, అని వాదిస్తూ కూర్చోవలసిన విషయం కాదిది. ఎవరి ఆత్మకువారు సంతృప్తికరంగా నచ్చచెప్పుకోవాలి. నా మనస్సు సమాధానపడదు. మా యింట్లో ఎవ్వరూ ఒప్పుకోరు. సరా" అన్నాడు. అతను ఎప్పుడూ ప్రసన్నంగా వుంటాడు. నవ్వుతూ మాట్లాడతాడు. అటువంటి వాడు యీ ప్రసక్తి వచ్చేసరికి చికాకంతా కను బొమల్లో ముఖంలో కనుపిస్తాడు.

"పోనీండి. మీసంగతి సరే బాధపడేదాన్ని నేనుకదా? నా మార్గం ఏదో నేను చూచుకుంటాను. ఈ కాన్పు చేసే లేడీ డాక్టర్ నాకు ఆప రేషను చేస్తానంది." అన్నది ఛాయ.

అతను చాలా కష్టంగా చూశాడు "నీ దొంగ జీవితము, నా దొంగ జీవితము అనుకుంటాను ఛాయా నువ్వు? నీ సొంత నువ్వు చూసుకుంటావా? ఎంతమాట అన్నావు?" అన్నాడు.

అతనితో చెప్పకుండా మోసంచేసి, తను చేయించేసుకుంటేనో? అంత మంచి మనిషిని మోసం చెయ్యటం ఎల్లా?

ఛాయ నిట్టూర్చింది యీ ఆలోచనలతో. అతను చెప్పినట్లుగా భగవంతుడిచ్చిన యీ జీవితం అనుభవించవలసిందే.

సుఖంగా పూరివడుతూ అతను నిద్ర పోతున్న నిశ్శబ్దమైన రాత్రివేళ ఛాయ ఆలోచిస్తూ కూర్చుంది. ఏ మాతృత్వం కోసమైతే తను కృష్ణమూర్తితో ముడిపెట్టుకోవడానికి నిరాకరించిందో ఆ మాతృత్వం తనని ఒకసారి కాదు, నాలుగుసార్లు వరించింది. ఇంకెన్నిసార్లు వరిస్తుందో తెలియదు. తన చేతులలో లేదు. సుందర్ కనే సుందరమైన కల లేవో తనకి తెలియవు. తనుమాత్రం అతని ఛాయలా బ్రతుక వలసిందే. ఎంతో మంచివాడు, పెద్దమనిషి అనుకున్న, కృష్ణమూర్తిని చేతులారా వదులు కున్నందుకు బాధపడటంలేదు ఛాయ. అంతకంటే మంచివాడు, సౌమ్యుడు అనుకున్న సుందర్‌కి ఛాయలా బ్రతుకవలసినందుకూ బాధపడటంలేదు ఛాయ. దైవకృతాలు కొన్ని, మానవకృతాలు కొన్ని యీ జీవితంలో. ●

(ఆకాశవాణి సౌజన్యంతో)

# క్రమ క్రమంగా...

టంకశాల అశోక్

●

నా ఉత్సాహం
ఇలా
అలలా
సాగివస్తూనే ఉంటుంది
ఉద్రేకం
ఉప్పెనలా
పొంగివస్తూనే ఉంటుంది
నేనిలా
నిరంతరం
ఒడ్డునూ
అడ్డు రాళ్లనూ
ఢీకొంటూనే ఉంటాను
"సముద్రం ముందుకు చొచ్చు
కొస్తూం"దని
శాస్త్రజ్ఞు లన్నట్లు వార్త!
నాకు వర్తున్నది

